

# దివి నుంచి భువికి
# జాలువారుతున్న గుండ్లకమ్మ



### రాచర్ల శ్రీ రంగనాయక స్వామి గుండానికి పోటెత్తిన వరద
### రెండు రోజులుగా జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు

**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

రాచర్ల మండలంలోని శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయ గుండానికి వరద నీరు భారీగా చేరుతుంది.గత రెండు'మూడు రోజులుగా నల్లమల అటవీ ప్రాంతంలో కురిసిన

తరువాయి 4లో..

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు

## ప్రభుత్వ వైద్యశాలల్లో
# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల జులై 20**

బాపట్లలోని ప్రాంతీయ వైద్యశాలను జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలో రోగుల పేర్ల నమోదు, ఓపి, ఇంజక్షన్ వేసే గది, హెచ్ఐవి కౌన్సిల్ గదులు, ఎక్స్ రే, స్కానింగ్ గదులు, చిన్నపిల్లల వార్డు, కాన్పులు, ప్రసూతి విభాగాలను పరిశీలించారు. బ్లడ్ స్టోరేజ్ యూనిట్, పురుషుల వార్డు, స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్, ల్యాబ్, ఐ సి యు, ఔషధాల నిల్వ కేంద్రం, అత్యవసర విభాగాలను పరిశీలించారు. ఆయా వార్డులలో వైద్యం పొందుతున్న రోగులతో ఆయన స్వయంగా మాట్లాడారు. వైద్యం సక్రమంగా జరుగుతుందా..., డాక్టర్లు బాగా చూస్తున్నారా..., సకాలంలో వైద్య సేవలు అందుతున్నాయా లేదా వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా.. అంటూ రోగులతో మాట్లాడుతూనే ఆరా తీశారు. ఆస్పత్రిలో బెడ్ల సామర్థ్యం, ప్రతిరోజు సగటున నమోదయ్యే ఓపీలు, వైద్యం కొరకు ఆసుపత్రిలో చేరుతున్న

తరువాయి 4లో..



## సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు
# ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి..

### సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకం..
### - జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా స్పష్టం..






**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,20**

కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా,జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర రావు తో కలసి డయేరియా, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య భద్రతపై సంబంధిత శాఖల అధికారులు, డివిజన్ మరియు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలతో పాటు సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకం అన్నారు. గ్రామ,పట్టణ స్థాయిలో వైద్యారోగ్య, ప్రజారోగ్య, పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది బాధ్యతగా, విధిగా పనిచేస్తేనే.. ప్రజారోగ్య భద్రత సాధ్యం అవుతుందన్నారు.సంబందిత అధికారులు తప్పకుండా ప్రతిరోజు విధులకు హాజరవుతూ క్రింది స్థాయి సిబ్బందిని కూడా సకాలంలో విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆరోగ్య కేంద్రాల పరిధిలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై ఏఎన్ఎం, ఆశ, సిబ్బందికి ఎప్పటికప్పుడు తగు సూచనలు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మందుల కోరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రకాల సీజనల్ డ్రగ్స్ ను అందుబాటులో ఉంచాలన్నారు.పంచాయతీ రాజ్ మరియు మున్సిపల్ శాఖ పరిధిలోని అన్ని రకాల మంచినీటి పథకాల నిర్వహణలో క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలను చేపట్టాలన్నారు.జిల్లాలో ఇంకనుండి ప్రతి శుక్రవారాన్ని డ్రైడేగా కాకుండా ప్రతి రోజు డ్రై డే గా పాటించాలన్నారు.ప్రతి రోజు డ్రై డే అమలు జరిగేలా మండల, డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్, తహసిల్దార్లను, డివిజన్ అధికారులను ఆదేశించారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు వేడి నీటిని తాగడం, స్వీయ పరిశుభ్రతను పాటించడంపై అవగాహన, విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడా డయేరియా, డెంగ్యూ, మలేరియా వంటి కేసులు రాకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని,ఎక్కడైనా డయేరియా సంబంధిత కేసులు గుర్తించినట్లయితే ఆయా గ్రామాల్లో తక్షణ వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా హాస్టళ్లలో, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో మంచినీటి సదుపాయాలు,వాటర్ ట్యాంకుల పారిశుద్ధ్యంపై సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖాధికారులు, ఐసిడిఎస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా వంట మనుషులకు వంట నిర్వహణలో ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి భోజన శాలలను శుచిగా శుభ్రంగా ఉంచుకునేలా చర్యలు

తరువాయి 4లో..

## ఎడతెరిపి లేకుండా
# కురుస్తున్న చిరుజల్లులు

### బేజారు పడుతున్న ప్రజలు -చెరువుల్లోకి చేరని చుక్కనీరు.
### మెట్ట పంటలకు ప్రాణం పోస్తున్న వాన చినుకులు.
### ప్రశ్నార్ధకంగా మారిన ఆయకట్టు భూములలో పంట సాగు.

**కొమరోలు పెన్ పవర్ జూలై 20**



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీణ ప్రభావంతో కొమరోలు మండలంలోని పలు గ్రామాలలో గత నాలుగైదు రోజులుగా చిరుజల్లులు కురుస్తున్నాయి.ఎడతెరిపి లేకుండా జల్లులు కురుస్తున్నందువల్ల ప్రజా జీవనానికి అంతరాయం కలుగుతున్నది . దీనితో ప్రజలు బేజారుపడుతున్నారు . గత నాలుగు రోజులుగా పగలు రాత్రి తేడా లేకుండా చిరుజల్లు లు కురుస్తున్నాయి. దీనితో సిమెంట్ రోడ్లపై నీళ్లు ప్రవహిస్తున్నాయే కానీ చెరువుల్లోనికి చుక్క నీరు చేరలేదు. పశుపక్షాదులు తాగడానికి కూడా చెరువుల్లో నీరు లభించడం లేదు. ఇక ఎడతెరిపి లేకుండా కురుస్తున్న చిరుజల్లులతో పొలాల్లో సాగు చేసి ఉన్న సజ్జ, కొర్ర, కంది తదితర మెట్ట పంటలు ప్రాణము పోసుకొని కళకళలాడుతున్నాయి. చెరువుల్లోనికి నీరు చేరకపోవడంతో ఆయకట్టు భూములలో పంట సాగు ప్రశ్నార్ధకంగా మారిందని రైతులు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలపై ఆశలు పెంచుకున్న రైతులు ఇప్పటికే వరి నారు పెంచుకుంటూ వరి నారును కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాగే మరికొన్ని రోజులు గడిస్తే పెంచుకున్న వరినారు ముదురి పోయి పనికిరాకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరంతరాయంగా కురుస్తున్న

తరువాయి 4లో..

# రాష్ట్రంలో శాంతిభద్రతలపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలి..

### తక్షణమే వరద బాధితులు అదుపుకోవాలి..
### ముంపు మండలాల్లో సిపిఐ బృందం పర్యటనలు..
### రాష్ట్ర విభజన చట్టం హామీలు సాధించాలి..
### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ వెల్లడి.









**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,20**

రాష్ట్రంలో శాంతిభద్రతలు ఆందోళనకరంగా ఉన్నాయని తక్షణమే ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలని, అదేవిధంగా వరదలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ పేర్కొన్నారు.శనివారం ప్రకాశం జిల్లా సిపిఐ సర్వసభ్య సమావేశానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు ఆందోళనకరంగా ఉన్నాయి అన్నారు.పుంగనూరులో వైసీపీ ఎంపీ మిధున్ రెడ్డి పై దాడి, సరికాదని గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పులు ప్రస్తుతం టిడిపి చేస్తే వైసీపీకి టిడిపికి తేడా ఏమిటి అని ప్రశ్నించారు.పుంగనూరు లాంటి ఘటనలు మళ్లీ రాష్ట్రంలో చోటు చేసుకోకుండా ముఖ్యమంత్రి స్పందించాలని సూచించారు.కక్ష సాధింపు రాజకీయాలు పక్కనపెట్టి రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలపై దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు తో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు.వరదలకు దెబ్బతిన్న రైతులకు రైతు భరోసా కింద 20 వేల రూపాయలు అందచేయాలని కోరారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో సిపిఐ ప్రతినిధి బృందాలు పర్యటించి జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.వరద బాధితులకు సిపిఐ నాయకులు,కార్యకర్తలు, అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించాలని కోరారు.రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలు బాగలేవని ఇప్పటికే 14 లక్షల కోట్లు రాష్ట్రం అప్పుల ఊబిలో కూలిపోయింది అన్నారు.రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను రాష్ట్ర ప్రభుత్వం సాధించాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదే,పదే ఢిల్లీ వెళ్లి తాత్కాలిక ప్రయోజనాలు లబ్ధి పొందడం కాకుండా,రాష్ట్రానికి ప్రత్యేక హోదా,రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు, విశాఖ రైల్వే జోన్,కడప స్టీల్ ప్లాంట్, వెనుకబడిన జిల్లాల ప్రత్యేక ప్యాకేజీ సాధించాలని కోరారు. గడచిన 10 సంవత్సరాలలో ఎన్డీఏ, వైకాపా ప్రభుత్వాలు రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం నిలబడటానికి తెలుగుదేశం, జనసేన పార్టీలు కీలకంగా

తరువాయి 4లో..

మూడవ పేజీ తరువాయి

## దివి నుంచి భువికి

# జాలువారుతున్న గుండ్లకమ్మ



వర్షాలకు గుండ్లకమ్మ నది పొంగి పరవళ్లు తొక్కుతూ నెమలిగుండ్ల రంగనాయక స్వామి చెంత ఎత్తైన కొండ మీద నుంచి క్రిందికి వరదనీరు పెద్దఎత్తున జలపాతం లా జాలువారుతూ నెమలిగుండ్ల రంగనాయక స్వామి గుండంలో దుముకుతుంది ఈ దృశ్యం దివి నుంచి భువికి జాలువారుతున్నట్లు కను విందు చేస్తుంది ఇలా వరద నీరు చేరడంతోనెమలి గుండం జలకలను సంతరించుకుంది. ఈ దృశ్యాన్ని చూచితీరాల్సిందే గుండ్లకమ్మ నది నెమలి గుండం వరకు కొండలు గుట్టల నడుమ ప్రవహించి నెమలిగుండ్ల రంగనాయక స్వామి గుండం వద్ద పైనుండి భువికి దిగి భూమి మీద ప్రవహించి పంటలకు నీరందించి సస్యశ్యామలం చేసి సముద్రంలో కలుస్తుంది నెమలిగుండ్ల రంగడి చెంతనుంచే భూమిపై ప్రవహిస్తుంది.

## ప్రభుత్వ వైద్యశాలల్లో

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలి

వారి సంఖ్య, అత్యవసర విభాగంలో సేవలు, ఆపరేషన్ లు జరుగుతున్న తీరు, ఔషధాల నిల్వలకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రోగుల వెంట వచ్చిన వారి బంధువులు వేచి ఉండడానికి ఎలాంటి సౌకర్యం లేదని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతోను మాట్లాడారు. వర్షాల సీజన్ లో అంటువ్యాధులు ప్రభలకుండా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడానికే ప్రభుత్వ వైద్యశాలలు నడుస్తున్నాయన్నారు. జిల్లా కేంద్రమైన బాపట్లలోని ప్రాంతీయ వైద్యశాలలో 400కు పైగా ఓపీలు నమోదవుతున్నాయని చెప్పారు. ఏడు విభాగాలలో ఓపీలు నడుస్తుండగా, అత్యవసర సేవలు, ఆపరేషన్ల కొరకు సగటున ప్రతిరోజు నాలుగు నుంచి ఐదు వరకు బ్లడ్ ప్యాకెట్లు వినియోగిస్తున్నామన్నారు. ప్రస్తుతం బ్లడ్ స్టోరేజ్ విభాగంలో 49 బ్లడ్ ప్యాకెట్లు ఉన్నాయని, వాటి సామర్థ్యం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిరోజు సగటున 80 మందికి ఎక్స్ రే లు తీస్తున్నామని చెప్పారు. ఈ విభాగంలో కొంత సిబ్బంది కొరత ఉందన్నారు. రోగుల వెంట వచ్చిన వారు వేచి ఉండడానికి అవసరమైన షెడ్ ఏర్పాటు చేస్తామన్నారు. నిధులను సమీకరించి తక్షణమే చర్యలు తీసుకుంటామని లేదా దాతల సహాయంతో సత్వరమే ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన వారంతా ఆరోగ్యవంతులై తిరిగి వెళ్లడమే లక్ష్యంగా డాక్టర్లు పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన వైద్యం సకాలంలో అందించాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలపై నిరంతరం వైద్యాధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రక్తం నిల్వలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. 20 పడకల స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్ జిల్లాలో సమర్థంగా నడుస్తుందన్నారు. అప్పుడే పుట్టిన శిశువులు అనారోగ్యానికి గురైతే ప్రత్యేక యూనిట్ లో వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం రోజుల వ్యవధిలో జన్మించిన ఏడుగురు శిశువులు ఇక్కడ వైద్యం పొందుతున్నట్లు వివరించారు. ఐ సి యు విభాగం బాగా నడుస్తుందన్నారు. ప్రాంతీయ వైద్యశాలలో మంచి వైద్య సేవలు అందుతున్నాయన్నారు. రోగులతో మాట్లాడినప్పుడు ఎలాంటి ఫిర్యాదులు రాలేదని, వైద్యుల సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన విషయాలను తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఏపీవీపీ కోఆర్డినేటర్ డాక్టర్ శేషు కుమార్, అక్కడకు చేరుకున్నారు. ఆయన వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ, తదితరులు ఉన్నారు.

## ఎడతెరిపి లేకుండా

# కురుస్తున్న చిరుజల్లులు

చిరుజల్లుల కారణంగా అన్ని వర్గాల ప్రజలు బేజారు పడుతున్నారు .కొన్ని జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసి వాగులు పొంగిపొర్లుతూ ఉండగా ,కొమరోలు మండలంలో గత వారం రోజులుగా కురిసిన వర్షాల కారణంగా చెరువులకు వాగులు వంకలకు నీరు చేరని పరిస్థితి ఏర్పడింది. గత ఏడాది కాసిన ఎండలకు భూగర్భ జలాల మట్టం కూడా గణనీయంగా పడిపోయింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోవు రోజులలో తాగునీటి కూడా ఇబ్బందులు పడవలసి వస్తుందని ప్రజలు ఆందోళన చేస్తున్నారు. గత నెలలో కురిసిన కొద్దిపాటి వర్షానికి పొలాలు పదును ఎక్కటంతో రైతులు దుక్కులు దున్ని పంటల సాగుకు ఏర్పాటు చేసుకున్నారు .అయితే రైతులు ఆశించినంతగా వర్షాలు కురవక పోవడంతో రైతుల ఆశలు నిరాశలవుతున్నాయి. కొమరోలు మండలంలో జూన్ నెలలో 53. 5 మిల్లీమీటర్ల వర్షం కురవవలసి ఉండగా, ఆ నెలలో 49.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అలాగే జూలై మాసంలో 114.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 45 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసిందని రెవెన్యూ శాఖ అధికారులు చెబుతున్నారు. జూలై మాసం పూర్తి అయితే ఇక వర్షాలపై ఆశలు వదులుకోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు

# ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి..

చేపట్టాలన్నారు.హాస్టళ్లలో విధిగా పారిశుధ్య చర్యలను చేపట్టాలన్నారు.ఎక్కడా కూడా నీటి కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పాఠశాలల పరిధిలోని వాటర్ ట్యాంకులూ, కుళాయిలు, మధ్యాహ్న భోజన నిర్వహణ చర్యలను పరిశీలించాలన్నారు.తరచూ నీటి ట్యాంకులని శుభ్రం చేయాలన్నారు. క్రమం తప్పకుండా పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అలాగే పిల్లల శుభ్రత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రతి రోజు విద్యార్థులకు వ్యక్తిగత పారిశుధ్యం,పోష్టికాహార ఆహారపు లావాట్ల గురించి తెలియజేయాలన్నారు. అలాగే వర్షపు నీరు నిల్వ లేకుండా పంచాయతీ రాజ్, మునిసిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.గ్రామా స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆరోగ్య పరిరక్షణ, జాగ్రత్తలు పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేయించి ఉపయోగించాలన్నారు.అన్ని గ్రామ పంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచి తరచూ శానిటేషన్ చర్యలు పటిష్ఠంగా చేపట్టాలని ఆదేశించారు.తరచూ తాగునీటి స్వచ్ఛత పరిక్షలు నిర్వహించాలన్నారు.మండల స్థాయిలో తహసిల్దార్లు, ఎంపిడిఓ లు,డివిజన్ స్థాయిలో డివిజన్ స్థాయి అధికారులు ఈ విషయాలపై పూర్తీ స్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సిఈఓ మాధురి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.సురేష్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఎస్ఈ మర్దన్ అలీ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజన,వివిధ శాఖల అధికారులు, క్షేత్ర స్థాయిలో డివిజనల్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలి..

మారి నేపథ్యంలో విభజన హామీలను సాధించాల్సిన బాధ్యత కూడా తెలుగుదేశం,జనసేన పార్టీపై ఉందన్నారు. వైకాపా సీనియర్ నాయకులు రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి పై వచ్చిన ఆరోపణలను నిరూపించుకోకుండా మీడియా సంస్థలను విలేకరులను దుర్భాషలాడటం మంచి పద్ధతి కాదన్నారు.సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ డిసెంబర్ 25 కి నాటికి భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.భూ సంస్కరణలు చట్టాలు, బ్యాంకులు జాతీయకరణ,పెత్తనం దారులకు వ్యతిరేకంగా సిపిఐ చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడంతోపాటు,పార్టీ బలోపేతానికి వాడ,వాడలా పార్టీ శత దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. వెంకట్రావు, సిపిఐ నగర్ కార్యదర్శి పివిఆర్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శవం కనిపిస్తే జగన్‌లోని సైకో నిద్రలేస్తున్నాడు : మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 20**

రాష్ట్రంలో శవం కనిపిస్తే చాలు జగన్ రెడ్డిలోని సైకో మళ్లీమళ్లీ నిద్రలేస్తున్నాడని ధ్వజమెత్తారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కానీ అతడి జిమ్మిక్కు లు, శవరాజకీయాల్లోనే ఇటీవలి ఎన్నికల్లోనే ప్రజలు తిరస్కరించిన విషయాన్ని జగన్ గుర్తు పెట్టుకోవాలనీ హితవు పలికారు. జగన్ వికృత మనస్తత్వం గుర్తించే వైనాట్ 175 అని విర్రవీగిన వ్యక్తిని ఎన్నికల్లో ప్రజలు 151 నుంచి 11కు తెచ్చినా బుద్ధి రాకుంటే ఎలా అని ప్రశ్నించారయన. పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన హత్యోదంతాన్ని అడ్డంపెట్టుకుని రాజకీయ పబ్బం గడుపు కోవాలని జగన్ రెడ్డి పడుతున్న అవస్థలు చూస్తుంటే అహస్యం కలుగుతోందంటూ శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో దుయ్యబట్టారు ప్రత్తిపాటి. అంతేకాక అయిదేళ్లు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి ఎక్కడికెళ్లి ఏం మాట్లాడాలనే కనీస వివేకం, విచక్షణను కూడా జగన్ రెడ్డి కోల్పోయినట్లు కనిపిస్తోందని ఎద్దేవా చేశారాయన. బిడ్డపోయిన బాధలో ఉన్నవారికి పరామర్శలో రాజకీయ ప్రసంగాలు, అమ్మఒడి ఇతర పథకాల ప్రస్తావన ఎందుకో సమాధానం చెప్పాలన్నారు. అన్నింటికీ మించి జగన్ పెంచి పోషించిన హత్యారాజకీయాలతోనే ఇన్ని దారుణ హత్యలు, దాడులు జరుగుతున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు ప్రత్తిపాటి. తన రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం అయిదేళ్ల పాటు యువతకు గంజాయి, కత్తులు అందించిన జగన్ పాపాలకు ఫలితమే ఇప్పుడు ఎన్నో ప్రాణాలు కత్తిమొనన వేలాడుతోన్నది చేదు నిజమని వాపో యారాయన. ఇంత జరుగుతున్నా కూడా బాధితులకు ఊరట కంటే విద్వేషాలు ఎగదోయడమే లక్ష్యంగా జగన్ శవయాత్రలు సాగిస్తున్నారని తూర్పార బట్టారు ప్రత్తిపాటి. దానికి ముందుగా తన అనుకూల మీడియా, తప్పుడు పోస్టులతో ప్రజలు మధ్య, వర్గాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇవన్నీ చూస్తుంటే కోర్టు విచారణల నుంచ తప్పించుకోవడానికి, అసెంబ్లీ సమావేశాలను తప్పించుకోవడానికే జగన్ దొంగనాటకాలు ఆడుతున్నట్లు కనిపిస్తోంది తప్ప మరొకటి లేదన్నారు. నెలరోజుల్లోనే ఏదో జరిగిపోతోందని గావు కేకలు పెడుతూ, ప్రధానికి లేఖ రాసి., దిల్లీలో దీక్ష చేస్తున్నా అంటున్న జగన్ తన అయిదేళ్ల రక్తచరిత్రపై కూడా ప్రధానికి మరో సవిరమైన లేఖ రాయాలని సూచించారు ప్రత్తిపాటి పుల్లారావు.

# జగన్ ఉనికి కాపాడుకోవడానికే శవరాజకీయాలు...

### ఓడి పోయాక శాంతిభద్రతలు గుర్తుకు వచ్చాయా?

### జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి




**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 20**

వ్యక్తిగత కక్షతో జరిగిన హత్యకు రాజకీయ రంగు పులమడం, దాన్ని వివాదం చేసి లబ్ధిపొందాలను కోవడం సరికాదని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ సంఘ విద్రోహ శక్తులపై కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసిందని గుర్తు చేశారు. తన ఐదేళ్ల పాలనలో జరిగిన అరాచకాలపై మాజీ సీఎం జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలని , ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం వల్ల వైసీపీ ఒనగూరే ప్రయోజనాలు ఏమి ఉండవన్నారు.

**ఉనికి కాపాడుకునేందుకే శవరాజకీయాలు...:** గత ఐదేళ్లలో 22 మంది ఎంపీలున్నా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒక్కసారైనా దిల్లీలో ధర్నా చేయని జగన్ ఇప్పుడు ధర్నా చేస్తామని చెప్పడం హాస్యస్పదంగా ఉందని బాలాజి మండి పడ్డారు. పరామర్శకు వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి ఏపీలో రాష్ట్రపతి పాలన కోరడం, అసెంబ్లీలో గౌవర్నర్ ప్రసంగం అడ్డుకుంటామనడం చెప్పడం సిగ్గుచేటన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తన ఉనికి కాపాడుకోవడానికే శవరాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ పాలనలోనే ముస్లిం సోదరులపై ఎక్కువగా హత్యలు జరిగాయని, నంద్యాలలో అబ్దుల్ సలాం అనే వ్యక్తి కుటుంబ సమేతంగా ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. కొవిడ్ సమయంలో ఆక్సిజన్ కొరత ఉందని డాక్టర్ సుధాకర్ ప్రశ్నిస్తే ఆయన్ను తీవ్రంగా వేధించిన సంఘటన ,దళితుడిని చంపి డోర్ డెలివరి చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు విషయం గుర్తు లేదా అని ప్రశ్నించారు. జగన్ ఎన్నికల్లో ఓడిపోయన తర్వాత శాంతి భద్రతల అంశం గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఐదేళ్లు దాడులు, హత్యలతో ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసింది నిజం కాదా అని నిలదీశారు.

# కార్మిక హృదయ నేత కామ్రేడ్ సి ఆర్ మోహన్...

### సి ఆర్ మోహన్ స్మారక స్థూపం వద్ద ఘనంగా నివాళులు అభిమానం చాటుకున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు




**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 20**

నేడు సీఆర్ మోహన్ మూడవ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఉదయాన్నే సి ఆర్ మోహన్ స్మారక స్థూపం వద్ద చేరుకొని పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం యూనియన్ నాయకులు కె.చెంచయ్య, అక్కులయ్య,అంజయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు సి ఆర్ మోహన్ అని, కార్మికులకు ఎటువంటి సమస్యలు వచ్చిన, కష్టం వచ్చిన వెంటనే స్పందించి వాటిని పరిష్కరించే వారని, కార్మిక ,కర్షక ప్రజా సమస్యల కోసం అహర్నిశలు పాటుపడిన మహోన్నత వ్యక్తి సి ఆర్ మోహన్ అని కొనియాడారు. అందుకే సి ఆర్ మోహన్ కార్మికుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకోని నిలిచిపోయారని, సి ఆర్ మోహన్ లేని లోటు ఎవరు తీర్చలేరని, నిబద్ధత కలిగిన నాయకుడు సి ఆర్ మోహన్ అని, జాతీయ,అంతర్జాతీయ అంశాలపై అవగాహన ఉన్న నాయకుడు సి ఆర్ మోహన్ అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దేవసహాయం, ఆదినారాయణ, శివయ్య, పోతురాజు, మేరి, మార్థమ్మ, ద్రక్షయని, కార్మికులు పాల్గొని పూలువేసి నివాళులు అర్పించారు.

# పంటలకు జీవం పోసిన వర్షం

### కోమరోలు లో అధిక వర్షపాతం నమోదు రైతుల హర్షం

**గిద్దలూరు పెన్ పవర్ జూలై 20**



గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాలు గిద్దలూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలో రైతులు వేసిన పలు పంటల కు జీవం పోశాయి దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు గిద్దలూరు వ్యవసాయ శాఖ పరిధిలో కోమరోలు మండలంలో అత్యధికంగా 41-2 మీ మీ ల వర్షం నమోదుకాగా బెస్తవారిపేట మండలంలో కేవలం 8-6మీ మీల వర్షం నమోదయింది గిద్దలూరు లో 16-4మీ మేలు రాచెర్లలో 13-4మీమేలు నమోదయింది ఖరీఫ్ లో 390 హెక్టార్లలో కంది 450 గ్రీన్ గ్రామ్ 15 బ్లాక్ గ్రామ్ 39 హెక్టార్లలో సాగుచేశారు కాకుండా పసుపు 24 కూరగాయలు 198 హెక్టార్లలో వేశారు ప్రస్తుత పంటలన్నీ జీవంపోసినట్లైయింది ఈఏడాది తీక్షణమైన ఎండలు కాయటం తో డిప్ బోర్లలో నీటి మట్టం పూర్తిగా పడి పోయి పంటకు నీరు కట్టుకోలేక పలు పంటలను వది లేశారు అయితే ప్రస్తుత వర్షం రైతులు ఊపిరి పీల్చుకునెలా చేసింది.

# తెలుగువారి స్థితిగతులను ఇప్పటికైనా అధ్యయనం చేయండి.. లోక్ సత్తా పార్టీ..

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 20**

ఉపాధి అవకాశాల కోసం ఎంతోమంది మన తెలుగు రాష్ట్రాల నుండి పొట్ట చేత పట్టుకొని అరబ్ దేశాలకు వెళుతున్నారని వీరిలో కొందరు నకిలీ ఏజెంట్ల ద్వారా ఆయా దేశాలకు వెళ్లి దుర్భర పరిస్థితులను అనుభవిస్తున్నారని, వారి స్థితిగతులు జైళ్లలో ఉన్న ఖైదీల కన్నా హీనంగా ఉంటున్నాయని ఇప్పటికైనా వారి యొక్క స్థితిగతులపై ప్రభుత్వం పూర్తి సమాచారాన్ని సేకరించి అటువంటి వారిని తిరిగి స్వదేశానికి రప్పించడం కొరకు తగిన ఏర్పాటు చేయాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ కోరారు. ఇటీవల శివ అనే వ్యక్తిని తాను పడుతున్న కష్టాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా వైరల్ గా మారి మంత్రి లోకేష్ చొరవతో బయటపడిన సంఘటన అనంతరం కూడా ఇంకా మరికొందరు వారు ఎదుర్కొంటున్న చిత్రహింసలను సోషల్ మీడియా ద్వారా ఏకరువు పెడుతున్నారని కనుక, ఈ అంశంపై సీరియస్ గా దృష్టి సారించాలని కోరారు. అరబ్బదేశాలలో ఇళ్లల్లో పనులు నిమిత్తం మహిళలను తీసుకొని వెళ్లి వాళ్లతో గొడ్డు చాకిరి చేయించుకోవడమే కాకుండా వారిపై బలాత్కారానికి పాల్పడుతున్న సంఘటనలు కూడా వెలుగుచూస్తున్నాయని దీనిపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం, ఆయా దేశాల్లో ఉన్న రాయబార కార్యాలయాల్ని అప్రమత్తం చేసి అటువంటి వారందరినీ స్వదేశానికి తీసుకురావాలని కోరారు. అదే క్రమంలో నకిలీ ఏజెంట్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని కోరారు..



# పవన్ కల్యాణ్‌కు జడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పించండి

**-పీఎం మోడీ కి విజ్ఞప్తి.**



**భట్టిప్రోలు, పెన్ పవర్ జూలై 20**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ను భద్రత విషయం లో కేంద్ర నిఘా వర్గాలు హెచ్చరించి నందున వెంటనే పవన్ కళ్యాణ్ కు జడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పించాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోడి కి సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాస రావు విజ్ఞప్తి చేస్తూ లేఖ వ్రాశారు. శనివారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైసిపి ఓటమికి పవన్ కళ్యాణ్ కారణమని జగన్ కక్ష పెంచుకున్నారని, కూటమిప్రభుత్వం ఏర్పాటు లో పవన్ కళ్యాణ్ కీలక మయ్యారన్నారు. కావున పవన్ కళ్యాణ్ ను అంతం చేయడానికి జగన్ కుట్రలు చేస్తున్నారని,గతంలో కూడా సిఎం గా ఉన్న జగన్ అనేక దాడులను పవన్ కళ్యాణ్ పై చేయడం వాస్తవం అని శ్రీనివాస రావు పేర్కొన్నారు.పవన్ కళ్యాణ్ కు ఎలాంటి హాని జరిగిన దానికి పూర్తి బాధ్యత జగన్ దే నని శ్రీనివాస రావు పేర్కొన్నారు. జగన్ కుటుంబంకు 50సంవత్సరాలు నేర చరిత్ర ఉన్నదని గుర్తు చేశారు.రాష్ట్రం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ కు అందరూ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన ఇంటూరి






**కందుకూరు పెన్ పవర్, జూలై 20**

హైదరాబాద్ లోని నోవాటెల్ హోటల్ లో కమ్మ గ్లోబల్ సమ్మిట్ కు హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన కంచర్ల





**కందుకూరు పెన్ పవర్, జూలై 20**

హైదరాబాద్ నోవాటేల్ హోటల్ లో జరిగిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ కార్యక్రమం లో తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని కుప్పం టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి అయినందుకు శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి ని శ్రీకాంత్ ఘనంగా సత్కరించారు.

# మట్కా జూదరుల బైండోవర్

**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

గిద్దలూరు పట్టణంలోని మట్కా నిర్వహిస్తున్న ఇద్దరిని బైండోవర్ పోలీసులు బైండోవర్ చేశారు. ఓ మహిళతోపాటు మరో వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వీరు మట్కా కేంద్రాన్ని నిర్వహిస్తున్నారన్న సమాచారంతో ఇద్దరిని అదుపులోకి తీసుకొని ఎమ్మార్వో వద్ద బైండోవర్ చేశారు.

## వడ్డీ వ్యాపారుల బెడద నుండి బాధితులను కాపాడాలన్నదే మా ధ్యేయం

# పొదిలి పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు ముల్లా కుద్దూస్ స్పష్టం

**పొదిలి, పెన్ పవర్ జూలై 20**

పొదిలి పట్టణంలో కొందరు అక్రమంగా వడ్డీ వ్యాపారం చేస్తూ, తమ ఇష్టానుసారం వడ్డీ వసూలు చేస్తూ కొందరిని అష్ట కష్టాలు పెడుతున్నారని, అటువంటి వారి ని వడ్డీ వ్యాపారుల బెడద నుండి కాపాడాలన్నదే మా ధ్యేయమని పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముల్లా కుద్దూస్ స్పష్టం చేశారు శనివారం సాయంత్రం పొదిలిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనపై కొందరు చేసిన ఆరోపణలు కేవలం బాధితుల పక్షాన తాను మాట్లాడినందుకేనని కుద్దూస్ చెప్పారు పొదిలి పట్టణంలో ముల్లా మునీర్, షాకీర్ అనే ఆర్టీసీ సెక్యూరిటీ గార్డు, రఫీ అనే డ్రైవర్ లు అక్రమంగా వడ్డీ వ్యాపారం చేస్తూ యువకులను ఆకర్షిస్తూ వారికి అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి, బెట్టింగులను ప్రోత్సహిస్తున్నారని కుద్దూస్ చెప్పారు వారి బారిన పడిన ఎంతోమంది ఆర్థికంగా నష్టపోయి ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు బాధితులు తనతో వారు పడిన కష్టాలు చెప్పడంతో తాను వారి పక్షాన మాట్లాడినందుకే తనపై అవాస్తవమైన ఆరోపణలు చేశారని అందులో ఏమాత్రం నిజం లేదని కుద్దూస్ కొట్టి పారేశారు అలాగే ఆయా వడ్డీ వ్యాపారుల బారిన పడిన పలువురితో వారు పడిన ఇబ్బందులను స్వయంగా చెప్పించారు రహిమాన్ ఖాన్ అనే వ్యక్తి మాట్లాడుతూ తాను 18 సెంట్లు పొదిలిలో స్థలం కొనుగోలు చేస్తే మునీర్ అనే యువకుడు అక్రమంగా ఆక్రమించుకొని తనపై దౌర్జన్యం జరిపారని, ఈ విషయాన్ని తాను పొదిలి పోలీసులకు



ఫిర్యాదు చేయడం కూడా జరిగిందన్నారు షేక్ గౌస్ అందాన్ని అనే బాధితుడు మాట్లాడుతూ తాను పొదిలి పట్టణంలోని బీసీ హాస్టల్ సమీపంలో 60 సెంట్లు కొనుగోలు మరో తొమ్మిది మందితో కలిసి కొనుగోలు చేయడం జరిగిందని, అయితే మునీర్, షాకీర్ షేక్ మహబూబ్ బాషా అనే వ్యక్తులు తాను కొనుగోలు చేసిన స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకొని తమను బెదిరించారని వాపోయారు ఈ విషయాన్ని తాను పొదిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు ముళ్ళ షాహిద్ అనే మరో బాధితుడు మాట్లాడుతూ మునీర్ అనే వ్యక్తి వద్ద తాను 15 లక్షల రూపాయలు వడ్డీకి రుణం తీసుకున్నానని, అయితే అందుకుగాను 35 లక్షల రూపాయలు తమ వద్ద నుండి వసూలు చేశారని అయినప్పటికీ ఇంకా నేను బాకీ ఉన్నట్లు దౌర్జన్యం జరుపుతున్నారని చెప్పారు అలాగే షాహిద్ తల్లి కూడా మునీర్ అనే వ్యక్తి మరి కొందరు కలిసి తమ ఇంటి మీదికి తరచుగా దాడికి వస్తున్నారని, వారి వల్ల తనకు తన కుమారుడికి ప్రాణాపాయం ఉందని వాపోయారు ఈ విషయాలను పొదిలి పోలీసులకు ఫిర్యాదు కూడా చేయడం జరిగిందన్నారు అలాగే ఒక కానిస్టేబుల్ మాట్లాడుతూ తాను కూడా ఆ వడ్డీ వ్యాపారుల వలలో చిక్కుకున్నానని, రెండు లక్షలు అప్పు తీసుకొని అందుకుగాను ఐదు లక్షల 70 వేల రూపాయలు చెల్లించడం జరిగిందని వాపోయారు పొదిలి పట్టణానికి చెందిన జిమ్ నిర్వాహకులు షేక్ జుబేర్ మాట్లాడుతూ తన తమ్ముడు మునీర్ దగ్గర వడ్డీకి అప్పు తీసుకోవడం జరిగిందని, వడ్డీతో సహా చెల్లించినప్పటికీ తన తమ్ముడిని చంపుతామని బెదిరిస్తున్నారని వారి భయంతో తన తమ్ముడు ఇల్లు వదిలి వెళ్లిపోవడం జరిగిందని తెలిపారు పొదిలిలో తమ ఇష్టానుసారంగా విచ్చలవిడిగా వడ్డీ వ్యాపారం చేస్తూ పలువురిని ఆర్థికంగా ఇబ్బందుల పాలు చేస్తున్న మునీర్ అతని అనుచరులపై పోలీసు అధికారులు గట్టి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు ఈ సమావేశంలో బాధిత కుటుంబాలకు చెందిన పలువురు మహిళలు కూడా పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన సదస్సు




**కందుకూరు పెన్ పవర్, జూలై 20**

మండలంలోని కోవూరు గ్రామంలోని గ్రామ సచివాలయంలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పంట సాగు చేసే కౌలు రైతులకు యజమానులకు సాగు ధ్రువీకరణ పత్రాలు (సిసిఆర్సి - క్రాప్ కల్టివేటర్ రైట్ కార్డ్స్) పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో రాము మాట్లాడుతూ పంట సాగు చేసే ప్రతి రైతు ఖచ్చితంగా గ్రామ రెవెన్యూ అధికారినీ, గ్రామ వ్యవసాయ సహాయకులు సంప్రదించి యజమాని పట్టాదారు పాసు పుస్తకం, ఇద్దరివీ ఆధార్ కార్డులు, కౌలు రైతు ఫోటో తో దరఖాస్తు చేసుకొని సాగు ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చు అని తెలిపారు. పంట సాగు ధ్రువీకరణ పత్రం అనేది భూ యజమానులకు పంట సాగుదారులకు మధ్య జరిగే ఒప్పందం అని, దీని కాల పరిమితి 11 నెలలు మాత్రమే ఉంటుంది అని తెలియజేసారు. రాబోయే కాలంలో కౌలు రైతుకు వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీతో విత్తనాలు, పంట నమోదు చేసుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్ట పరిహారం, ఇన్ పుట్ సబ్సిడీ,పంట బీమా , అన్నదాత సుఖీభవ, పంట రుణాలు సున్నవడ్డి పొందవచ్చని, పంట పండిన తర్వాత పంటను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకొనుటకు అవకాశం ఉందని తెలియజేసారు. కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పై కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె. అభిశక్త్,గ్రామ రెవెన్యూ అధికారి ఎం వి సతీష్ , ఉపసర్పంచ్ కాకుమాని వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు నాదెళ్ల రమణయ్య, నాదెళ్ల మాధవ రావు,రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా మారెళ్ళ కాశీరత్తమ్మ ద్వితీయ వర్ధంతి...

## పలువురు ఘన నివాళి కాశీరత్తమ్మ పై ప్రత్యేక పాట ఆవిష్కరణ..

## పలు సేవా సంస్థల నిర్వాహకులకు సత్కారం..





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,20.**

మారెళ్ళ కాశీ రత్తమ్మ ద్వితీయ వర్ధంతి ఒంగోలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఘనంగా నిర్వహించారు. ముందుగా కాశీరత్తమ్మ చిత్రపటానికి కుటుంబ సభ్యులతో పాటు పలువురు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అభ్యుదయ రచయిత దశరథ మారెళ్ళ కాశీరత్తమ్మ పై వ్రాసిన ప్రత్యేక గీతాన్ని గాయకుడు శరత్ బాబు పాడగా ఆ దృశ్య గీతాన్నిఆవిష్కరించారు.ఒంగోలులో ప్రజలకు సేవ చేస్తున్న శివం పౌండేషన్,సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్, బొమ్మరిల్లు అనాధాశ్రమం, ఉషోదయ వృద్ధాశ్రమం నిర్వాహకులు ఖాసీం రాజ్యలక్ష్మి దంపతులు,సర్దార్ భాష, గొల్లపూడి శ్రీహరి,కసుకుర్తి కోటమ్మలను సేవ పురస్కారాలతో పాటు 5000 రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతి తో సత్కరించారు.పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో గుడ్ న్యూస్ మినిస్ట్రీ హాస్టల్ లో డిగ్రీ చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు ఫీజుల నిమిత్తం 40 వేల రూపాయలు మరో పేరు విద్యార్థినికి స్కూల్ ఫీజు నిమిత్తం 10వేలు ఆర్థిక సాయం అందజేశారు.వీరితోపాటు ది సేవ్ అనిమల్ ఫౌండేషన్ దివ్య, కాశయ్య స్వామి ఉచిత ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ పి.హరిబాబు ప్రకాశం నేత్ర అవయవ శరీర దాన ప్రోత్సాహకుల ఐక్యవేదిక ప్రచారకర్త నాగేశ్వర్ ,ఎడిటర్ షాన్ లను ఘనంగా సత్కరించారు.అనంతరం శివం ఫౌండేషన్,సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్, బొమ్మరిల్లు కార్యాలయాల్లో అన్నదానం నిర్వహించారు.ఉషోదయ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బియ్యం నిత్యవసర వస్తువులు మరియు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పేలప్రోలు రామకృష్ణ పరమహంస (బిర్లా) దామచర్ల పూర్ణచంద్రరావు, టి .అరుణ, మండవ లావణ్య. అనంతమ్మ ,నామినేని మోహనరావు,మాజీ మున్సిపల్ చైర్మన్ యక్కల తులసిరావు, మంచినేని శ్రీనివాసరావు .బత్తుల మునలారెడ్డి, వై వి సుబ్బారావు, కొల్లా మధు, కొండూరి విశ్వసేన్, మారెళ్ళ వివేకానంద సుబ్బమ్మ,మారెళ్ళ సుబ్బారావు రాజేశ్వరి, కొమ్మి రమణయ్య రాజేశ్వరి, పేలప్రోలు చిలకమ్మ బ్రహ్మానందం,కొమ్మి కృష్ణయ్య బుజ్జమ్మ దంపతులతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# మహిళలు,పిల్లల భద్రతకు పెద్దపీట వేస్తున్న జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్..

## జిల్లాలో ఎవరైనా మహిళలు, పిల్లలపై అసభ్యకరంగా ప్రవర్తించినా,అఘాయిత్యాలు, లైంగిక దాడులకు పాల్పడినా ఉపేక్షించేది లేదు: జిల్లా ఎస్పీ..




**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,20.**

ప్రకాశం జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే పలు పోలీస్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీలకు వెళ్లిన జిల్లా ఎస్పీ సత్వరం ఒక బాధితురాలికి న్యాయం చేకూర్చారు.బాధితురాలు ఫిర్యాదుపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకున్నారు.శుక్రవారం ఎస్పీ ఒంగోలులోని ఉమన్ పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేయుటకు వెళ్లి అక్కడి పిర్యాదుదారులతో మాట్లాడుతున్న క్రమంలో ఒంగోలుకు చెందిన బాధితురాలు ఒక ఆకతాయి తన కుమార్తెతో (10 సం.) అసభ్యకరంగా ప్రవర్తించగా మరొక వ్యక్తి తన భర్త పై దాడి చేసి పారిపోయినట్లు ఎస్పీ దృష్టికి తీసుకొని వచ్చారు.జిల్లా ఎస్పీ సదరు ఫిర్యాదును సావధానంగా విని వెంటనే సీసీఎస్ పోలీసులను రంగంలోకి దించారు.తక్షణ దర్యాప్తు చేసి గాలింపు చర్యలు చేపట్టి స్వల్పకాల వ్యవధిలోనే ఒంగోలులోని వంటవారి కాలనీకి చెందిన మిట్ట అనిల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.ఫిర్యాదుపై ఒంగోలు టూ టౌన్ పోలీస్ అధికారులు %ఇంజీ.శ్రీ.107/24 ఏ/రీ% 75, 115(2) ఆఫ్ బిఎన్ ఎస్ సెక్షన్ 8 ఆఫ్ పి ఓసి ఎస్ ఓ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసారు.గతంలో అనిల్ పై ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో లో చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడిగా ఉన్నాడు.అతనిపై రౌడీ షీట్ తెరవడం జరుగుతుంది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎవరైనా మహిళలు, పిల్లలపై అసభ్యకరంగా ప్రవర్తించినా,అఘాయిత్యాలు, లైంగిక దాడులకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,జిల్లాలో మహిళలు,పిల్లల భద్రతకు వారిపై నేరాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.తమ ఫిర్యాదుపై జిల్లా ఎస్పీ స్వయంగా స్పందించి సత్వరమే తమకు న్యాయం జరిగేలా చేసిన జిల్లా ఎస్పీను మరియు పోలీసులకు బాధితురాలు కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పవన్ కళ్యాణ్‌కు కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలి

**-సోమరౌతు అనురాధ**



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 20**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రమాదం పొంచి ఉంద నే కథనం పై జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ స్పందించారు. శనివారం ఈ సందర్భంగా ఆమె భట్టిప్రోలు విలేకరులతో మాట్లాడుతూ,మా అధినేత పవన్ కళ్యాణ్ దేశ,రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారన్నారు. అటువంటి పవన్ కళ్యాణ్ కు విద్రోహ శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని కేంద్ర ప్రభుత్వం కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలని ఆమె కోరారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర ప్రభుత్వం కూడా భద్రత పెంచాలని అనురాధ పేర్కొన్నారు.

# గుంటూరు రేంజ్ ఐజిలును కలిసిన జిల్లా ఎస్పీ..





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,20**

ప్రకాశం జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఏ ఆర్ దామోదర్ శనివారం నాడు గుంటూరు రేంజ్ ఐజిను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం లా అండ్ ఆర్డర్ ఐజి సిహెచ్ శ్రీకాంత్ ను కలిశారు.ఐజి ల కు ఎస్.పి. పుష్పగుచ్చాలను అందజేశారు.

# దర్శి ప్రభుత్వ హాస్పటల్ నందు మొక్కలు నాటిన డాక్టర్ సుమన్



**దర్శి, పెన్ పవర్ జూలై 20**

దర్శి ప్రధాన వైద్య అధికారి, సుమన్ ఆధ్వర్యంలో హాస్పటల్ నందు మొక్కలు నాటే కార్యకరమాన్ని చేపట్టారు. ఈ సందర్భముగా, డాక్టర్ సుమన్ మాట్లాడుతు పచ్చదనం పరిశుభ్రత పరిరక్షణ కోసం మనమందరం పాటు పడాలి అని అన్నారు. షేక్ మహ్మద్ రఫీ మాట్లాడుతూ, వాతావరణంలో ఉష్ణోగ్రతలు తగ్గు దల ఉండాలి అంటే ప్రతిమనిషి భాద్యతగా వారి ఇంటి పరిసరాల్లో మొక్కలు పెంచాలి అన్నారు, డాక్టర్ గీత పద్మ మాట్లాడుతూ, చెట్లు చెట్లు నరకడం వలన వర్షాలు సరిగా పడవు అని అన్నారు.మిగిలిన లక్ష్మి పూజిత, డాక్టర్ మోహన్ శివకుమార్,టీడీపీ ప్రకాశం మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్,స్టాఫ్ పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలోని కృష్ణానది పరివాహక ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి.**

**లోతట్టు ప్రాంతాలలోని ప్రజలకు సేవలు అందించడానికి సంసిద్ధంగా ఉన్నాం -బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి**





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 20**

రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జూలై 20న శనివారం ఎస్పీ స్వయంగా కృష్ణానది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి, లోతట్టు ప్రదేశాల పరిస్థితులను గురించి స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెనుమూడి వంతెన వద్ద కృష్ణానది నది ప్రవాహాన్ని పరిశీలించినారు. అనంతరం రేపల్లె డిఎస్పి కార్యాలయాన్ని సందర్శించి నది పరివాహక ప్రాంతాలలో తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి సమీక్షించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు పడుతున్నాయన్నారు. అల్పపీడన ద్రోణి ప్రభావం మరో రెండు రోజులు ఉండే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా ప్రకాశం బ్యారేజ్ నుండి నీటిని కిందకి విడుదల చేస్తున్న నేపథ్యంలో కృష్ణానది పరివాహక ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. జిల్లాలోని కృష్ణానది పరివాహక ప్రాంతాలలో, లంక గ్రామాలలోని పరిస్థితుల గురించి పోలీస్ అధికారులతో చర్చించి, తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి, ఒకవేళ వరద ముంపు సంభవిస్తే ఎటువంటి చర్యలు తీసుకోవాలో తగిన సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితులైన ఎదుర్కొని ప్రజలకు సేవ చేసేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కాలువలు, వాగులు, నదులు ప్రమాద స్థాయిలో ప్రవహించే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ముంపునకు గురవడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో నివాసం ఉండే ప్రజలు ప్రభుత్వం సూచించిన పునరావాసలలోకి వెళ్లాలని, బ్రిడ్జిలు, కల్వర్టుల పై వరద నీరు ప్రవహిస్తుంటే వాటిని దాటి వెళ్లే ప్రయత్నం చేయవద్దని, ప్రత్యామ్నాయ మార్గాన్ని చూసుకోవాలని, ప్రజలు ప్రమాదాలకు గురికాకూడదనే ఉద్దేశంతో పోలీసులు సూచించే సూచనలు తప్పనిసరిగా పాటించాలని, అవి మీ యొక్క భద్రత కొరకే అని గ్రహించాలని, ప్రజలు పోలీసుల తక్షణ సహాయం కొరకు డయల్ 100/112 కి, లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట రేపల్లె డిఎస్పి టీ.మురళీకృష్ణ రేపల్లె పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్.కె నజీర్ బేగ్ , ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలి



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 20**

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి బాపట్ల నియోజకవర్గంలోని ప్రజలందరూ హాజరుకావాలని కోటేశ్వరరావు తెలిపారు. శనివారం బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆదివారం సాయంత్రం బాపట్ల నియోజకవర్గం లోని పిట్టనవానిపాలెం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మతో పాటు అంబేద్కర్ ముని మనవడు ఆనంద్ రాజు యశ్వంత్ అంబేద్కర్ హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. మరియు బాపట్ల జిల్లాలోని నాయకులందరూ ఈ కార్యక్రమానికి వస్తారని కోటేశ్వరరావు తెలియజేశారు. ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో అంబేద్కర్ సెంటర్ నుండి భారీ బైక్ ర్యాలీ ఉంటుందని ఆయన తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి అంబేద్కర్ వాదులు, మరియు సోషల్ మీడియా సభ్యులు ప్రజలంతా కూడా ఈ కార్యక్రమానికి హాజరై అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోటేశ్వరరావు పిలుపునిచ్చారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

**డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు**



**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

గిద్దలూరు పట్టణమునందు ఉత్తరప్రదేశ్లోని ఫతేపూర్ జిల్లా కరోలి గ్రామం నుండి పాదయాత్రగా బయలుదేరి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్రలో బాగంగా గిద్దలూరు కు శివకరణ్ చేరుకున్నారు ఈ సందర్భంగా భారతదేశ కోసం అమరులైన వారికి నివాళులర్పిస్తూ చెట్టు నాటారు. మన దేశంకోసం ప్రాణాలర్పించిన వారికి మాటలతో కాకుండా చెట్లు నాటి ప్రకృతిని కాపాడుతూ వారి ఆత్మ శాంతి చేకూరే విధంగా చెట్లునాటాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న గిద్దలూరు మండల డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ముందుగా శాలువా శివ కరణ్ స్వామి ని ఘనంగా సత్కరించారు. 15 వేల కిలోమీటర్లు పైగా చెప్పులు లేకుండా జాతీయ జెండా పట్టుకుని దేశం సుభిక్షంగా ఉండాలని పాదయాత్ర చేస్తున్న శివ కరణ్ కి బిజెపి సభ్యులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ఆర్థిక సహాయ సహకారాలు అందించి ఆయనను ముందుకు సాగనంపారు ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి గిద్దలూరు మండల బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు భవణాసి ఆంజనేయులు, గిద్దలూరు రూరల్ బి జె పి అధ్యక్షులు కాకర్ల తిరుపాల్ రెడ్డి తాలూకా బిజెపి కోకన్వీనర్ గుమ్మా రాముడు నాగేశ్వరావు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సీజ్ చేసిన డిప్యూటీ డిఈవో



**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

గిద్దలూరు నగర పంచాయతీలోని విశ్వభారతి పాఠశాల యాజమాన్యంఎలాంటి అనుమతులు లేకుండా ఒక ఇంట్లో ఎల్ కేజీ, యూకేజీ ప్రీ ప్రైమరీ పాఠశాలను నిర్వహిస్తుండగా సమాచారం అందుకున్న డిప్యూటీ డీఈఓ చంద్రమౌళిశ్వరావు ఆయా గదులను శని వారం నాడు సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు,రాచర్ల ఎంఈవోలు కావడి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా సమస్యలపై ముఖ్యమంత్రిని కలసిన మాగుంట..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,20**

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి శనివారం విజయవాడలో రాష్ట్ర పార్లమెంటు సభ్యులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జరిపిన సమావేశం సందర్భంగా ప్రకాశం జిల్లాలోని కొన్ని ముఖ్య సమస్యలను తెలియజేసి వాటిని త్వరితగతిన పరిష్కరించవలసినదిగా కోరారు.జాతీయ ఉపాది హామీ పథక నిధులతో ఎంపీ, పంచాయితీ, శాసనసభ్యుల మొదలగు నిధులతో కలిపి పనులు చేపట్టుటకు మరిన్ని జాతీయ ఉపాది హామీ నిధులు రాబట్టడం, ప్రకాశం జిల్లాలో రోడ్ల నిర్మాణానికి సెంట్రల్ రోడ్డు నిధులు రాబట్టడం, రాష్ట్ర ఆర్ అండ్ బి రోడ్లును నేషనల్ హైవే రోడ్లుగా మార్చడం , సింగరాయకొండ వద్ద యమర్జన్సీ విమాన లాండింగ్ పనులు పూర్తికి నిధులు కోరారు.ఒంగోలు పార్లమెంటు పరిధిలో రాచర్ల, దర్శి మరియు కొండపి లో మూడు కేంద్రీయ విద్యాలయాలు %--% కంభంలో నవోదయ విద్యాలయాన్ని మంజూరు కోరడం, ప్రకాశం తదితర జిల్లాలకు 13 మెడికల్ కాలేజీలు మంజూరు కోరడం,గిద్దలూరులో సైనిక్ స్కూలు మంజూరు కోరడం,ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం క్రింద రోడ్లు-వంతెనల నిర్మాణానికి నిధులు, దొనకొండలో వి.యల్.ఆఫ్. నావల్ స్టేషన్, ఆర్మీ లాబ్ మరియు ఏవిఏషణ్ అకాడమీ మరియు ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు, ప్రకాశం జిల్లాలో పేపర్ మిల్లు ఏర్పాటు,నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైను సత్వర పూర్తికి నిధులు మరియు ప్రకాశం జిల్లాలో మంజూరైన 4 రైల్ ఓవర్ మరియు ఒక రైల్ అండర్ వంతెనల సత్వర పూర్తికి చర్యలు తీసుకోవాలని కోరారు.వీటితోపాటు వెలిగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తికి, మార్కాపురం క్రొత్త జిల్లా ఏర్పాటు, కనిగిరిలో ట్రిపుల్ ఐటీ కాలేజి మంజూరుకు, పెదచెర్లోపల్లి మండలంలో తయారీ జోన్ ఏర్పాటుకు 18,859 కోట్లు మంజూరు, ఒంగోలు పట్టణానికి అండర్ గ్రౌండ్ వాటర్ సిస్టం, శిల్పారామం మరియు పెద్ద స్టేడియం మంజూరు,ప్రకాశం జిల్లాలో జంతు ప్రదర్శనశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి తప్పక కృషిచేసి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

## పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ**



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 20:**

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లా వ్యాప్తంగా పారిశుధ్యం అధ్వానంగా తయారైందని జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని జిల్లా వ్యాప్తంగా పారిశుధ్య పనుల నిర్వహణ ముమ్మరంగా చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో శనివారం సింగరకొండ మీడియాతో మాట్లాడుతూ వర్షాలు దాటికి జిల్లాలోని పట్టణాలతో పాటు గ్రామాల్లో వర్షం నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయాయన్నారు. దీంతో నిలిచిన వర్షపు నీరు మురుగునీరుగా మారి దోమలు వృద్ధి చెందుతున్నాయన్నారు. జిల్లాలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడం వలన చెత్తాచెదారం కుళ్ళి దుర్వాసన వస్తున్నాయన్నారు. కొన్ని గ్రామాల్లో ఇప్పటికే ప్రజలు జ్వరాలతో పలు రోగాలతో అల్లాడుతున్నారని తెలిపారు. వర్షం ముసురు దాటికి దోమలు విపరీతంగా పెరిగిపోయాయని సాయంత్రమైతే ప్రజలపై దండయాత్ర చేస్తున్నాయన్నారు. దోమల కాటుకు ప్రజలు డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా జ్వరాల బారినపడుతున్నారని చెప్పారు. దోమల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు చేశారు. జిల్లాలో బ్లీచింగ్ చల్లించటం అంతంత మాత్రంగానే ఉందని తెలిపారు. దోమల నివారణకు ఫాగింగ్ ఆయిల్ బాల్స్ వంటివి చేపట్టకపోవడం వలన దోమలు ఉధృతి అధికంగా ఉందన్నారు. అధికారులు సక్రమమైన ప్రణాళిక లేకపోవడం వలన ప్రజలకు శాపంగా మారి రోగాల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మరోవైపు జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్య సూత్రాలపై ప్రజలకు వివరించాలని సింగర్ కొండ తెలిపారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో ప్రజలు అనారోగ్యం పాలై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ స్పందించి మున్సిపల్ పంచాయతీ శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ప్రతిరోజు పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని కోరారు.

## మండల విద్యాశాఖ కార్యాలయంలో మారని ఎంఈఓ పేరు

**బేస్తవారిపేట, పెన్ పవర్ జూలై 20**

బేస్తవారిపేట మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో ప్రస్తుతం పని చేస్తున్న మండల స్థాయి విద్యాశాఖ అధికారులుపేర్లు గత ఆరు నెలలుగా అలానే ఉంచారు. గతంలో ఇక్కడ పనిచేసిన జింకా వెంకటేశ్వర్లు బదిలీపై గిద్దలూరు మండల విద్యాశాఖ అధికారిగా పది నెలల క్రితం బదిలీ అయ్యారు. అనంతరం ప్రభుత్వం ఒక్కొక మండలానికి ఇద్దరు మండల విద్యాశాఖ అధికారులను నియమించింది. బేస్తవారిపేట మండల విద్యాశాఖ అధికారులుగా ఇద్దరు అధికారులను అప్పటి ప్రభుత్వం బేస్తవారిపేట మండలవిద్యాశాఖ అధికారి-1 బొర్రా కాశయ్య ను, బేస్తవారిపేట మండల విద్యాశాఖ అధికారి 2 గా చెగిరెడ్డి వెంకటరమణారెడ్డిని ప్రభుత్వం నియమించింది. వారు బాధ్యతలు చేపట్టి ఆరు నెలలు అయినా విద్యాశాఖ అధికారి కార్యాలయము లోపల ఏర్పాటుచేసిన బోర్డులో ప్రస్తుతం ఉన్న వారి పేర్లు వ్రాయించలేదు. బదిలీపై వెళ్లినటువంటి జింకా వెంకటేశ్వర్లు పేరు మాత్రమే అక్కడ కనిపిస్తూ ఉంది. విద్యాశాఖ కార్యాలయానికి వివిధ పనులకు వచ్చినటువంటి ఉపాధ్యాయులతోపాటు, ప్రజలు బోర్డుపై ఉన్న పేరుని చూసి ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. ఎంఈఓ కార్యాలయంలో ఇద్దరు




అధికారులు ఉన్నప్పటికీ నేటికీ బదిలీపై వెళ్లిన వారి పేరును తొలగించకపోవడంతో ఇదెక్కడి చోద్యం అంటూ ఉపాధ్యాయులు, ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా బదిలీపై వెళ్లిన జింకా వెంకటేశ్వర్లు తొలగించి ప్రస్తుతం పని చేస్తున్న మండల విద్యాశాఖ అధికారులైన బుర్ర కాశయ్య మరియు చెగిరెడ్డి వెంకటరమణారెడ్డిల పేర్లు నమోదు చేయాలని ప్రజలతోపాటు ఉపాధ్యాయులు కోరుచున్నాను.

## శ్రీశైలం ధర్మపదం కార్యక్రమంలో బంగారు నంది పురస్కారం అందుకున్న బుచ్చేశ్వరావు..



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,20.**

దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీశైలం ధర్మ పదం కార్యక్రమంలో గురువారం రాత్రి జరిగిన కూచిపూడి నృత్య సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చేస్వరావు బంగారు నంది పురస్కారం అందుకున్నారు.దేవాలయ సమాచార పౌర సంబంధాల సహాయ అధికారి శివారెడ్డి, దేవాలయ నిర్వాహకులు చేతుల మీదుగా బంగారు నంది పురస్కారం అందుకున్నారు.కూచిపూడి నృత్య సమ్మేళనం పలు ప్రాంతాలలో ప్రదర్శన చేయిస్తూ ఎంతో మంది చిన్నారులకు వేదికపై ఆకట్టుకునేలా కూచిపూడి వైభవాన్ని ప్రదర్శన చేయించడంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును పొందారు.లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా ద్వారా చిన్నారుల్లో ఉండే సృజనాత్మకతను వెలికితీస్తూ ఎంతోమందికి అవకాశం కల్పిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలుచోట్ల కూచిపూడి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తూ చిన్నారులకు పురస్కారాలు, మెమొంటోలు,సర్టిఫికెట్లు అందజేస్తున్నారు.అంతేకాకుండా చిన్నారుల్లో ఉండే సిజనాత్మకతను వెలికితీస్తూ వారిలో ఉండేటువంటి పట్టుదలను కూచిపూడి వైభవాన్ని ప్రదర్శన చేయించడంలో వారు చేస్తున్న కృషి ప్రశంసనీయం.ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో చిన్నారులచే వారు ఏర్పాటుచేసిన కూచిపూడి నాట్య సమ్మేళనం కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.బాల్యం నుండే చిన్నారులకు ధర్మ పదం పట్ల అలాగే మన హిందూ సాంప్రదాయాల పట్ల వారిలో ఉత్తేజితను కలిగిస్తూ కూచిపూడి వైభవాన్ని దశ దిశలా వ్యాపింప చేయటంలో వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని పలువురు అభినందించారు.కూచిపూడి వైభవాన్ని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నదని అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చేశ్వరావు అన్నారు.మన సంస్కృతిని సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అందుకోసం అందరూ ముందుకు రావాలని కోరారు.తల్లిదండ్రులు కూడా చిన్నారుల్లో ఉండే ఆసక్తిని గుర్తించి వారికి కూచిపూడి భరతనాట్యం లాంటి నాట్యాలను చిన్నప్పటినుండి నేర్పించాలని కోరారు.శ్రీశైల మల్లన్న ఆశీస్సులతో ధర్మపథం కార్యక్రమంలో భాగంగా ఇదే వేదికపై పురస్కారం అందుకోవటం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు.భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు నాకు మనోధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నా వెంట ఉండి నాకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి ఒక్కరిలో సేవాభావం ఉండాలని అప్పుడే మంచి సంస్కృతి సాంప్రదాయాలు కూడా చిన్నారులకు నేర్పించడం సాధ్యమవుతుందని అన్నారు.ఇక్కడ కూచిపూడి వైభవాన్ని నాట్యసమ్మేళనం ఏర్పాటు చేయడంలో సహకరించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ వారికి కృతజ్ఞతలు తెలిపారు.హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని అన్నారు.ఒంగోలు,చిలకలూరిపేటకు చెందిన చిన్నారులు ఒంగోలుకు చెందిన నాట్య గురువు డాక్టర్ పావని చైతన్య ఆధ్వర్యంలో శివ సాయి నాట్యాలయమునకు చెందిన చిన్నారులు అలాగే చిలకలూరిపేటకు చెందిన నాట్య గురువు ఆళ్ల నాగ తులసీ శ్యామలా ఆధ్వర్యంలో శ్రీ నవదుర్గ నాట్య ధార్మిక చిన్నారులు కూచిపూడి నృత్య సమ్మేళనం అందరినీ ఆకట్టుకున్నదని అన్నారు.ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి బుచ్చేశ్వ రావు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మద్దాలి మాధవరావు మరియు నాజీర్ అహ్మద్, డాక్టర్ బి నాగరాజు మరియు ఏ.రామచంద్ర మరియు ఎస్.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పౌరుల చేతిలో అస్త్రం - ఎంపీడీవో కాశయ్య



**సంతమాగులూరు, జూలై20 పెన్ పవర్**

సమాచార హక్కు చట్టం పౌరుల చేతిలో అస్త్రం లాంటిదని ఎండిఓ కాశియ్య అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలన పారదర్శకంగా ఉండాలనే లక్ష్యంతో 2005లో ఈ సమాచార హక్కు చట్టం రూపుదిద్దుకుందని చెప్పారు. సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరు సక్రమంగా వినియోగించుకొని వివిధ ప్రభుత్వ కార్యాలయాల ద్వారా పూర్తి సమాచారం పొందవచ్చని చెప్పారు.ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం పొందగోరేవారు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో పూర్తి సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.లేని పక్షంలో సమాచారం ఇవ్వని సదరు అధికారిపై ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు .ఈ కార్యక్రమంలో కాశయ్య,మండల వ్యవసాయ అధికారి రామినేని లావణ్య, విద్యాశాఖాధికారి-2 దినేష్ కుమార్,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాలకొండ ఆదాయం రూ 9.42 లక్షలు



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 20**

అయ్యవారిపల్లి పంచాయతీలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నృసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 9,42,196 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబి శ్రీనివాసరావు తెలిపారు. 1,630 మంది భక్తులు స్వామి వారిని ప్రత్యేక దర్శనం ద్వారా దర్శించుకున్నారు . లడ్డు ప్రసాదం ద్వారా 1,78,785 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖలో కలిసిన రేడియోబావి ఆంజనేయస్వామి గుడి

**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

గిద్దలూరు పట్టణంలోనీ రేడియో భావి సెంటర్లో ని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ను జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు సింగిల్ ట్రస్ట్ గా కొనసాగుతున్న పాలుగుళ్ల అనసూయమ్మ నుండి గిద్దలూరు గ్రూప్ దేవస్థానముల కార్యనిర్వహణాధికారి చిక్కుడు శ్రీనివాసులు అస్యూమ్ చేసి స్వాధీనం చేసుకున్నారు రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది, దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు, ఇతర కార్యనిర్వహణ అధికారులు ఆలయ అర్చక స్వామి సమక్షంలో ఆలయంలో గల విలువైన వస్తువులకు పంచనామా నిర్వహించారు. ఇప్పటి నుంచి ఆలయ పరిపాలన విధులు కార్యనిర్వహణాధికారి పరిధిలో ఉంటాయని ఆలయఅభివృధికి ప్రతిఒక్కరూ తోడ్పడాలని దేవాదాయశాఖ కోరింది ఈతతంగం గత 2022 నుంచి జరుగుతుంది కానీ సింగిల్ ట్రస్టీ స్పందించక పోవటం తో ట్రస్టీకి దేవాదాయశాఖ నోటీసు జారీ చేసి చివరికి ఆలయాన్ని స్వాధీనం చేసుకున్నారు.



# లోతట్టు ప్రాంతాల వారిని మెరక ప్రాంతాలకు తరలించాలి







**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 20:**

కృష్ణానది విజయవాడ బ్యారేజ్ వద్ద 8 గేట్లు ఎత్తి 7వేల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదలడంతో కృష్ణా నది పరివాహక లంక గ్రామాలకు ముంపు ఏర్పడే పరిస్థితి ఉన్నదని రేపల్లె ఆర్డీవో హేలా షారోన్ అన్నారు. శనివారం మధ్యాహ్నం మండలంలోని పెదలంక సమీపంలోని కృష్ణా నదిరేవును ఆమె మండల స్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మండల కేంద్రమైన భట్టిప్రోలు ఎంపీడీవో కార్యాలయ సమావేశాలలో వివిధ శాఖల అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు.రెండు రోజుల్లో కృష్ణ నదికి నీటి ఉధృతి పెరుగుతుందని ఆమె తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ, విద్యుత్,వైద్య,పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు.వరద ముంపు గ్రామాలలో తాగునీటికి ఇబ్బంది లేకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను భట్టిప్రోలు లోనే తమన్న మల్లికార్జున ఉన్నత పాఠశాల, వెల్లటూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పెద పులిహోరలోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వసతి భోజనం ఏర్పాట్లు చూడాలని ఆమె అధికారులకు సూచించారు. వరదల కారణంగా ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా, అదేవిధంగా పశు జాతిని కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించాలనిఆమె అధికారులకు సూచించారు. విద్యుత్ శాఖ వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి శాఖఅధికారులు, రెవెన్యూ శాఖకు అందుబాటులో ఉండాలని ఆమె తెలిపారు.మండల పరిధిలో ఎటువంటి అవసరాలు ఉన్న తనకు తెలియపరిస్తే జిల్లా కలెక్టర్ వారికి తెలియపరచనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిప్యూటీ తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, సర్వేయర్ బి శ్రీనివాసరావు, ఎంపీడీవో జేబీవీ మల్లికార్జునరావు, విద్యుత్ శాఖ ఏఈ ఏడుకొండలు, ఇరిగేషన్ ఏయి రవిబాబు,పి ఆర్ ఏ ఈ రామచంద్రరావు వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ఫైర్స్ సిబ్బంది అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం జాషువా 53వ వర్ధంతి సభ కరపత్రాలను విడుదల చేసిన డిప్యూటీ తాసిల్దారు రవికుమార్



**దర్శి, పెన్ పవర్ జూలై 20**

దర్శి మండలం లో గుర్రం జాషువా 53 వర్ధంతి సభ కరపత్రాలను స్థానిక డిప్యూటీ తాహసిల్దార్ ఆకుల రవిశంకర్ స్థానిక తాహసిల్దార్ కార్యాలయం లో శనివారం రాష్ట్రదళితసేన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గోడ ప్రతిమలను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా జిల్లా బీసీ సంఘం నాయకులు అన్నవరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 24న తారీఖున దర్శి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో మహాకవి కవికోకిల గుర్రం జాషువా 53వ వర్ధంతి సభ కార్యక్రమం జరుగుతుందని ప్రచార కరపత్రములను స్థానిక డిప్యూటీ తాసిల్దార్ ఆకుల రవిశంకర్ చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగిందని ఆయన తెలిపేరు. వెంకటేశ్వర్లుమాట్లాడుతూ దర్శి నియోజకవర్గ కేంద్రంలో జాషువా53వ వర్ధంతిసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ శ్రీమతి గొట్టిపాటి లక్ష్మి పాల్గొంటారని ఆయన తెలిపారు.గుర్రం జాషువా రచించిన పద్యాలను ఆలకించే కవులు, కళాకారులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జూపల్లి కోటేశ్వరరావు, దళిత ప్రజా సంఘాల నాయకులు జి ప్రేమ్ కుమార్, రాచపూడి మోషే, తదితరులు పాల్గొన్నారు. గుర్రం జాషువ పద్యాలపోటీలలో పాల్గొని కళాకారులు ఈ కింది నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేయగలరు. వివరములకు 9177079916, 9866239015, 8184980338 సంప్రదించాలి.

## శ్రీ సాయినాథుని ఆలయంలో ప్రారంభమైన గురు పౌర్ణమి వేడుకలు

-గ్రామంలో భిక్షాటన





**భట్టిప్రోలు పెన్ పవర్ జూలై 20**

మండల కేంద్రమైన భ ట్టిప్రోలు లోని శ్రీ సాయిబాబా ఆలయంలో శ్రీ సాయినాథ-దత్తాత్రేయ స్వామి వార్ల గురు పౌర్ణమి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయని శ్రీ సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు-అద్దేపల్లి గ్రామాలలో శ్రీ సాయినామ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ భిక్షాటన కార్యక్రమం నిర్వహించామన్నారు. బిక్షాటనలోఆలయ కమిటీ సభ్యులు, మహిళలు భక్తులు పాల్గొని జోలెపట్టి గ్రామంలోని ఈ జిల్లాలో బిక్షాటన గావించారు. అదేవిధంగా 21వ తేదీ తెల్లవారుజామున 5 గంటలకు స్వామివారికి సుప్రభాతం,కాగడా హారతి,గం 7 లకు స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం,అష్టోత్తర పూజలు నిర్వహించబడతాయన్నారు.ఈ పూజలో ముద్దుల కిరణ్ తేజ- రామలక్ష్మి కల్కి దంపతులతో పాటు కామేపల్లి బాలాజీ సత్యకుమార్లు పాల్గొంటారని తెలిపారు.గం 12 లకు మధ్యాహ్న హారతి,అనంతరం నారాయణ సేవ(అన్న ప్రసాద వినియోగము) జరుగుతుందని రమేష్ బాబు తెలిపారు.శని ఆదివారాలలో జరిగే గురు పౌర్ణమి వేడుకలలో అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని రమేష్ బాబు కోరారు.

## కౌలు రైతులకు సిసిఆర్సి కార్డు తప్పనిసరి

**పీసీపల్లి పెన్ పవర్ జూలై 20**

కౌలు రైతులకు సిసిఆర్ సి కార్డులు తప్పని సరి అని వ్యవసాయ శాఖాధికారి జి వెంకట స్వామి అన్నారు. శనివారం పెద ఆలవలపాడు, గుదే వారిపాలెం రైతు సేవా కేంద్రం పరిధి లోని కౌలు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓ జి.వెంకటస్వామి మాట్లాడుతూ మండల లో ప్రతి రెవెన్యూ గ్రామం నందు పంట సాగు చేయుచున్న ప్రతి కౌలు రైతు ఆయా గ్రామాల్లోని వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించి కౌలు రైతు గుర్తింపు కార్డు పొందాలని తెలిపారు . కౌలు రైతు గుర్తింపు కార్డు పొందిన రైతు కు కేవలం పండించిన పంట మీద మాత్రమే హక్కు తప్ప భూమి మీద ఎటువంటి హక్కు ఉండదని తెలిపారు. పంట కాలములో పంట నష్ట పోయిన, బ్యాంక్ రుణాలు ఇచ్చేందుకు, ఈ పంట నమోదుకు, ఎటువంటి రైతులకు ఇచ్చు ప్రభుత్వ పథకాలు కు మాత్రమే ఈ కౌలు రైతు గుర్తింపు కార్డు ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో,ఏఈఓ, విఆర్ఓ పంచాయితీ కార్యదర్శి. వి ఏఏ, ప్రజా ప్రతినిదులు, రైతు సోదరులు పాల్గొన్నారు.



# కుష్టు వ్యాధి పై ఇంటింటి సర్వేను పరిశీలించిన

## సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్. సుమయ



**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

గిద్దలూరులో ఆశాలు, ఏఎన్ఎంలు ఇంటింటా చేపడుతున్న కుష్టు వ్యాధి సర్వేను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్. సమయ మాట్లాడుతూ కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమాన్ని తప్పులు లేకుండా నిర్వహించి రోగాలను గుర్తించాలని గుర్తించిన రోగులకు తక్షణమే తగిన చికిత్సను వెంటనే అందించాలన్నారు సమాజంలో కుష్టి వ్యాధి ఉన్నవారిపై వివక్షణ చూపవద్దని కుష్టు వ్యాధి ఇతర అంటూ వ్యాధుల వలె సూక్ష్మ క్రిమి వల్ల వస్తుందని ఇది మైక్రో బ్యాక్టీరియా ద్వారా సంక్రమించు ఒక అంటువ్యాధి అని దీనిని హాన్సెన్ వ్యాధిగా కూడా పిలుస్తారని అన్నారు కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియా లేప్రే ' మైక్రో బ్యాక్టీరియా లెప్రొమాటోసిస్ బ్యాక్టీరియా వాళ్ళు కలిగే దీర్ఘకాలిక వ్యాధి అని ,కుష్టువ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా మందులు వాడటం,వైద్యుల సలహాలు,సూచనలు పాటించడం,పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పూర్తిగా నయం చేసుకోవచ్చు అన్నారు అలాగే శరీరం పై స్పర్శ లేని మచ్చలు,చర్మం పొడిబారడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే కుష్టు వ్యాధి నిర్దారణ పరీక్షను చేయించుకోవడం,ఒకవేళా కుష్టు జబ్బుగా గుర్తిస్తే వెంటనే సరియైన చికిత్స చేసుకోవడం వల్ల నష్టాన్ని నివారించవచ్చు.కుష్టు అనేది శాపం కాదని, అన్ని వ్యాధుల లాగే ఇది కూడా ఒక జబ్బేనని గుర్తించి సకాలంలో చికిత్స చేయించుకునేలా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం కుష్టి వ్యాధి సర్వేపై ఆశ వర్కర్లకు ఏఎన్ఎం లకు తగిన సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగమణి, సబ్ ఆఫీసర్ రంగనాయకులు , ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలో తదితరులు పాల్గొన్నారు.

## రెండు గేదలు మృతి



**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూలై 20**

విద్యుత్ ఘాతకానికి గేదెలు రెండు ట్రాన్స్ఫరాన్ని తగిలి మృతి చెందిన సంఘటన మండలం త్లోని చిన్న గుడిపాడు గ్రామ పొలాల్లో శనివారం చోటుచేసుకుంది అందిన వివరాల మేరకు ఒక్కొక్క గేదే 50 వేల రూపాయలు చేస్తుంది ఆ గేదెల యజమానులు ఐనేని వెంకట్ నారాయణ . గిలక కోటేశ్వరరావు గేదెలు చనిపోయాయని బాధతో కన్నీళ్లతో విలపిస్తున్నారు కావున ఈ నష్టపోయిన పాడి రైతులకు ప్రభుత్వం వారిని ఆదుకోని.వారికి నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయం తెలిపిన వెంటనే రైతు సంఘం నాయకులు దుగ్గంపూడి తిరుపతిరెడ్డి ఒంటేరు రాధాకృష్ణ మృతిచెందిన సంఘటనకు వెళ్లి రైత బృందాన్ని విద్యుత్ అధికారులను గేదె యాజమాలను సమస్యలను తెలుసుకొని చనిపోయిన గేదెలకు నష్టపరియం ఇవ్వాలని చెప్పారు.

### కావలి మున్సిపాలిటీకి స్పెషల్ గ్రాంట్ కింద

## 74 లక్షలు మంజూరు చేయించిన శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి

**కావలి పెన్ పవర్ జూలై 20**



కావలి పట్టణం గ్రేడ్ వన్ మున్సిపాలిటీ గత వైసిపి ప్రభుత్వం మున్సిపాలిటీ రోడ్లు డ్రైనేజీలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కావలి నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుంది అన్నంలో సందేహం లేదు ఎందుకంటే కావలి ముసునూరు రోడ్డును గత ఐదు సంవత్సరాలలో ఏ విధంగా ఉన్నదో పాదాచార్యులు ద్విచక్ర వాహనదారులు ఏ రీతిగా అవస్థలు పడ్డారో మనకు అందరికీ తెలిసింది ఇప్పుడైతే ఆ రోడ్డు ఎంతో సుశాలంగా ఎత్తు పల్లాలు లేకుండా పాదాచారులు చక్కగా ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలు జరగకుండా ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరిచారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కావాలి శాసనసభ్యులు రోడ్డును నిర్మించడం విశేషం. అంతేకాకుండా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కావలి మున్సిపాలిటీకి ప్రభుత్వం స్పెషల్ గ్రాండ్ కింద 74 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు సూర్య ప్రతినిధితో తెలిపారు.ఆగస్టు 15వ తేదీ లోపల పరిసర ప్రాంతాల్లో మొక్కలు చీకు లేకుండా అలాగే రోడ్లు, డ్రైన్లు ఎక్కడైతే అసంపూర్తిగాను అస్తవ్యస్తంగా ఉన్నాయో వాటిని గుర్తించి ఆగస్టు 15వ తేదీ లోపల స్వచ్ఛ కావలిగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. అంతేకాకుండా కావలి ఏ.ఏం.బేకరీ ఎదురుగా ఉన్న అన్నా క్యాంటీన్ ఎదురుగా 100 అడుగుల ఎత్తులో ఒక ద్వీపాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కావలి పట్టణాన్ని సుందరంగా అన్ని విధాల అభివృద్ధి పరచేందుకు కావలి పట్టణ ప్రజలు నా మీద నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన నా ప్రజలకు అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని ప్రజలకు సేవకుడిగా ఉంటానని వారు తెలిపారు.

## జవహర్ భారతి భారతి డిగ్రీ కళాశాల విద్యార్థులవిజయ కేతనం

### అభినందించిన రెక్టార్ డి .వినయ్ కుమార్ రెడ్డి



**కావలి పెన్ పవర్ జులై 20**

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం 5వ సెమిస్టర్ డిగ్రీ పరీక్ష ఫలితాలు వెలువడివి ఈ ఫలితాల్లో జవహర్ పార్టీ డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. ఎకనామిక్స్ హిస్టరీ మరియు పొలిటికల్ సైన్స్ నందు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. బీఎస్సీ కోర్సు నందు ఫిజిక్స్, బోటనీ మరియు జువాలజీ లలో మూడు శాతం ఉత్తీర్ణత సాధించారు. బిఎస్సి ,ఎం ఎస్ సి గ్రూప్ నందు సబీనా 9.83 గ్రేడ్ పాయింట్స్ సాధించి కావలి పట్టణంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. బిఎస్సి, సిడిజెడ్ గ్రూప్ నందు పి. నరేంద్ర మరియు ఎస్. దివ్య అను విద్యార్థులు యూనివర్సిటీ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉత్తమ విజయాన్ని సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులు విశ్వదయ రెక్టర్ డి. వినయ్ కుమార్ రెడ్డి కళాశాల కస్పాండెంట్ వీ సుధాకర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సుబ్రహ్మణ్యం నాయుడు, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు డైరెక్టర్ డాక్టర్ ఆర్. మాల్యాద్రి మరియు అధ్యాపకులు అభినందించారు. 2024 -2025 విద్యా సంవత్సరంకు సంబంధించిన ఫస్ట్ ఇయర్ కోర్సులో బీఎస్సీ ఆన్సర్స్, ఫిజిక్స్, బోటనీ, కంప్యూటర్, సైన్స్, డైలీ సైన్స్ ,పొలిటికల్ సైన్స్, బీకాం ఆన్సర్స్, కంప్యూటర్ అప్లికేషన్ మరియు బి. ఒకేషనల్ ఆన్సర్ ఆక్వా కల్చర్ అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు.

# అందరూ ఆరోగ్యంగా ఉండాలి.

## మండలంలోని అన్ని డిపార్ట్మెంట్ సమనంతో పని చేయాలి






**పొన్నలూరు పెన్ పవర్ జులై 20**

జిల్లా కలెక్టర్ అన్సారియా ఆదేశాల మేరకు మండలంలో తహసీల్దార్, ఎంపీడీఓ, మండల విద్యాశాఖాధికారి, వైద్యాధికారి సంయుక్త సమావేశం ఏర్పాటుచేశారు. ఇందులో భాగంగా మండలంలో స్పెషల్ డ్రైవ్ ద్వారా మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేయాలని తెలియజేశారు. దీనికి సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల లార్వాలు పెరగ కుండ చేసుకోవాలని, ఈగలు ఇంటి ఆవరణలో పరిసరాలలో పెరగకుండా, మురికి నిలువలు, చెత్తాచెదారాలను లేకుండా చేసుకోవాలన్నారు. ప్రతి ఆహార పదార్థాల పైన మూతలు తప్పకుండా ఉంచుకోవాలని మహిళా మూత్రులకు గుర్తు చేశారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఏ గ్రామంలో అయినా అనారోగ్య సమస్య లేదా పరిసరాల్లో అసౌకర్యం సమస్య ఉందని తెలిస్తే అధికారులు స్పందించి పరిష్కరించాలని అన్నారు. పరిసరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, రోజువారీగా తాగే నీళ్లను శుభ్రమైన నీరు తాగాలని అవసరమైన ప్రతి సారి కాచి చల్లార్చి వడపోసుకుని తాగడం ద్వారా టైఫాయిడ్ మరియు పచ్చకామెర్లు వ్యాధులకు దూరంగా ఉండటం సాధ్యమవుతుందని కోరారు. ఇంటి పరిసరాల్లో ఉన్న తొట్లు, వాడని రోళ్ళు, వాడకుండా ఉన్న టైర్లు, తాగి పడేసిన కొబ్బరి బోండాలు,కూలర్లలో నీళు నిలవకుండా చూసుకోవాలని, వారానికి ఒకసారి పూర్తిగా పడబోసి శుభ్రపరచుకొని మరల నీటి నింపుకోవడం ద్వారా లార్వా అభివృద్ధి చెందదని అన్నారు. దోమలను పుట్టకుండా చేయడం ద్వారా దోమల చేత కుట్టించుకోకుండా జాగ్రత్తలు తీసుకోగలుగుతామని అన్నారు. పై విధానాలను పాటించడం ద్వారా ఈ పరిస్థితుల్లో ఉన్న డయోరియా లక్షణాలను అరికట్టవచ్చు.అలాగే డెంగ్యూ దోమలను నియంత్రవచ్చు., ఈ సీజన్లో వచ్చేటువంటి వ్యాధులకు పూర్తిగా నియంత్రించడం సాధ్యమవుతుంది.ప్రతిరోజు గ్రామాలలో ఫీవర్ సర్వే చేయాలని ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బంది ఏ న్ ఏం లు ఆశా వర్కర్లు ప్రతిరోజూ ప్రతి గృహాన్ని సందర్శించి వ్యాధులు రాకుండా ఎలాంటి జాగ్రత్తలను పాటించాలో అవగాహన కల్పించాలి. జ్వరం రాకుండా ఎలాంటి జాగ్రత్త తీసుకోవాలో అవగాహన కల్పించాలి. దోమల పెరుగుదల లేకుండా చేసుకోవాలని ప్రతివారు ఇంటి ఆవరణలో ఉన్న నీటి నిలువులను పూర్తిగా పడబోసి ఎలా జాగ్రత్త చేసుకోవాలో అవగాహన కల్పించాలి. అలా ప్రతిరోజు జరగాలని, గ్రామంలోని ప్రతి కుటుంబ సభ్యులు సహకరించాలని ఈ విషయంలో అన్ని డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారులు కూడా సమన్వయతో పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ కల్పన, డాక్టర్ రవి కిరణ్, మండల విద్యాశాఖాధికారి ఎం రవి చంద్రబాబు, హరిబాబు,ఇ ఓ ఆర్ డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముందు జాగ్రత్తలతో తెగుళ్ల నివారణ సాధ్యం

### వ్యవసా య సలహా మండలి మాజీ ఛైర్మన్ కావూరి రమణా రెడ్డి

**చీరాల, జూలై 20,పెన్ పవర్**

ముందు జాగ్రత్తతో తగిన చర్య లు చేపట్టడం ద్వారా, తెగుళ్ల నివారణ సాధ్యపడుతుందని, వ్యవసాయ సలహా మండలి మాజీ ఛైర్మన్ కావూరి రమణా రెడ్డి అన్నారు. చీరాల మండ లం, కావూరి వారి పాలెం పం చాయితీ పరిధిలో, బాపట్ల వ్య వసాయ కళాశాల వారు, మల్లె పూల తోటలను, వేరు శనగ పొ లాలను పరిశీలించారు. రైతు లకు పురుగు నివారణ, తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ముందు జాగ్రత్తలకు సంబంధించి, పలు సలహాలు, సూచనలు అందజేశారు. ప్రొఫె సర్స్ ఓబయ్య, అచ్యుత రాజు, స్వర్ణ లత, రత్న కుమారి, పలు వురు ప్రొఫెసర్స్ హాజరై, రైతుల సందేహాలను నివృత్తి చేసి,తెగు ళ్లనివారణకు చేపట్టాల్సిన చర్య లను సవివరంగా తెలియజేశా రు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి మాజీ ఛైర్మన్ కావూరి రమణారెడ్డి తోపాటు, మంచాల తారక్, ఆసోది ఏడు కొండలు రెడ్డి, మంచాల వెంకటే శ్వర రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

